



## సదాబహార్ పత్తి విత్తనాలతో అధిక దిగుబడి సాధించాలి..

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

సదాబహార్ పత్తి విత్తనాలను సాగు చేసి రైతులు అధిక దిగుబడులు సాధించాలని ఆదిత్య అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ టెరిటరీ సేల్స్ ట్రైనీలు సీహెచ్. సంగారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి సూచించారు.

వివరాలు 2లో




# సంగారెడ్డి మెదక్

గురువారం 01 అక్టోబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:07


# సిద్ధాపూర్ చెరువులో మట్టి తవ్వకాలపై స్థానికుల అభ్యంతరం



**- వినాయక నిమజ్జనం ఏర్పాట్ల పేరుతో మట్టి తరలిశీప్పు వినియోగంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్**

- బతుకమ్మ నిమజ్జనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని వైనం
- నేను కాంగ్రెస్ కౌన్సిలర్ నన్ను ఎవరు అపలేరు
- ఎవరికీ చెప్పు కొంటారో చెప్పు కొండి హుకుం జారీ
- రెవిన్యూ మైనింగ్ అధికారులు లక్షల్లో లంచాలు ఇస్తున్నా..?
- ఓట్లు వేసినంత మాత్రాన మీ హుకుం ఏమిటి డదా బాయింపులు..?
- జిల్లా కలెక్టర్ చెరువులో మట్టి దోపిడీ పై విచారణ చేపట్టాలి
- కాంగ్రెస్ అంటే ప్రభుత్వం అంటే తెలియదా..? మా నాయకుడు కొట్టుకొమ్మన్నారు

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ పరిధిలోని సిద్ధాపూర్ గ్రామం ప్రస్తుతం వార్డు నంబర్ 7లో కాంగ్రెస్ కౌన్సిలర్ భర్త మితి మిరిన మాటలతో కాలని వాసులను బేధరిస్తు గ్రామ చెరువు ఉన్నా మట్టి తరలిస్తున్నారని కాలనీ వాసులు పేర్కొన్నారు. బుధవారం మీడియాసమా వేశంలో చేరువులో మట్టి దోపిడీవివరించారు గణేష్ నిమర్జనం కు రోర్డు మరమ్మత్తు లు చేస్తూన్నామని చెప్పి కౌన్సిలర్ భర్త ప్రవేట్ రోర్డు పనులకు మట్టి మొరం త రలించి సొమ్ము చేసుకోను చున్నారని కాలని వాసులు తెలుపటం విశేషం.

మిగతా 2 లో





# సిద్దాపూర్ చెరువులో మట్టి తవ్వకాలపై స్థానికుల అభ్యంతరం

మొదటిపేజీ తరువాయి





ఇప్పటి వరకు కోటి రూపాయల విలువ గల మట్టిని బయట వ్యారరులకు అమ్ము కొన్నారని పేర్కొన్నారు.ఈ మట్టి దోపిడీ పి స్థానిక తహసీల్దార్ మైనింగ్ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించు కోవటం లేదనే విమర్శలు ఆదికంగా ఉన్నాయి.అక్రమంగా చేరువు మట్టి తరలిస్తున్నా తవ్వకాలు, మట్టి తరలింపు అంశంపై సకాలనీ వాసులు అభ్యంతరం వ్యక్తం చేసిన ఘటనలు అధికంగా ఉన్నాయి.దేవుడి పేరు చెప్పి మట్టి దోపిడీకి కౌన్సిలర్ భర్త స్కెచ్ వేశారని తెలుపు తున్నారు.వినాయక నిమజ్జనం ఏర్పాట్ల కోసం మట్టిని వినియోగించినట్లు చెబుతున్నప్పటికీ, ఎంత మేర మట్టి తవ్వారు? ఎంత మేర మట్టి అవసరమైంది? తవ్విన మట్టిని ఎక్కడ వినియోగించారు? అనే వివరాలను అధికారులు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. తవ్వకాల కారణంగా చెరువు పరిసరాల్లో బావి లోతు గుంతలు ఏర్పడ్డాయని,అందులో పశువు నీటి కోసం వెళ్లి ప్రమాధలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.వేంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి కోటి రూపాయల మట్టి విలువ రికవరీ చేయాలి పేర్కొన్నారు.వార్డు నంబర్ 7 కౌన్సిలర్ భర్త విష్ణువర్ధన్‌రెడ్డి కాలని వాసులను బెదిరింపుల కు పాల్పడటం మానుకోవలన్నారు.మట్టి తవ్వకాల అంశంపై తహసీల్దార్‌ను సంప్రదించగా, తమ కార్యాలయం నుంచి ప్రత్యేకంగా ఎలాంటి మట్టి తవ్వకాలకు అనుమతి ఇవ్వలేదని, వినాయక నిమజ్జనం కోసం అవసరమైన మట్టిని వినియోగించుకోవాలని సూచినశేచామని పేర్కొన్నారు.



### చెరువు కట్ట పరిస్థితిపై పరిశీలన అవసరం

మట్టి తవ్వకాల వల్ల చెరువు కట్టకు ఏమైనా నష్టం జరిగిందా? నీటి నిల్వ సామర్థ్యంపై ప్రభావం పడుతుందా? అనే అంశాలపై సంబంధిత శాఖల అధికారులు సాంకేతికంగా పరిశీలన చేయాలని స్థానికులు కోరుతున్నారు.రాబోయే బతుకమ్మ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో చెరువులో నిమజ్జనానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయా? లేక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలా? అనే విషయంపై అధికారులు ముందుగానే స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

### సమగ్ర విచారణకు డిమాండ్

సిద్దాపూర్ చెరువులో జరిగిన మట్టి తవ్వకాలు, మట్టి వినియోగం, తరలింపు, అనుమతులు, చెరువు కట్ట పరిస్థితి తదితర అంశాలపై రెవెన్యూ, మున్సిపల్, సంబంధిత శాఖల అధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.అలాగే ప్రజలను బెదిరించినట్లు వస్తున్న ఆరోపణలపై కూడా పోలీసులు విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని వారు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు లేదా తరలింపు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సదాబహార్ పత్తి విత్తనాలతో అధిక దిగుబడి సాధించాలి..

మొదటిపేజీ తరువాయి



బుధవారం కొండాపూర్ మండల పరిధిలోని సైదాపూర్ గ్రామంలో రైతు లక్ష్మన్ గౌడ్‌కు చెందిన పత్తి పొలంలో ఆదిత్య అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సదాబహార్ పత్తి విత్తనాల సాగు విధానం, పంట యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు.పత్తి పంటలో సరైన విత్తన ఎంపికతో పాటు శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని వారు తెలిపారు. రైతులు వ్యవసాయ నిపుణుల సూచనలు పాటిస్తూ పంటను సాగు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ రామా గౌడ్‌తో పాటు రైతులు మల్లా గౌడ్, శంకరయ్య, వెంకటేష్, కృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# 9వ వార్డులో స్ట్రీట్ లైట్ ఏర్పాటు

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి:**

నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ప్రజల సౌకర్యార్థం బైపాస్ రోడ్డులో గాంధీ విగ్రహం వెనుక భాగంలో చీకటి సమస్యను గుర్తించిన వార్డు కౌన్సిలర్ బాణపురం రాజు ముదిరాజ్ ప్రత్యేక చొరవ తీసుకుని స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బాణపురం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.. వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రాత్రివేళ ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.స్ట్రీట్ లైట్ ఏర్పాటు పనుల్లో మున్సిపల్ ఎలక్ట్రికల్ సిబ్బంది అమర్, విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30 (ఎ) పోలీసు యాక్ట్ అమలులో ఉంటుంది

**- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపియస్.**

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**

శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 1వ తేదీ నుండి 31 వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్1861 అమలులో ఉంటుందని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలిపారు.కావున సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఇట్టి విషయంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# పీఏసీఎస్ సిబ్బంది బాధ్యతల నిర్వహణపై చైర్మన్ ఆదేశం

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యకలాపాలపై సమీక్ష

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 30:**





మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లో 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అర్ధవార్షిక మహాజన సభ బుధవారం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ అనంత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సంఘం రుణాలు, ఎరువుల విక్రయాలు, ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు.సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారి దస్తొరి అశోక్ మాట్లాడుతూ.. 2026 ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 31 వరకు డీసీసీబీ ద్వారా సంఘ సభ్యులకు అందించిన రుణాల వివరాలను వెల్లడించారు. ఈ కాలంలో 1,799 మంది సభ్యులకు రూ.15.04 కోట్ల స్వల్పకాలిక రుణాలు, 66 మంది సభ్యులకు రూ.2.60 కోట్ల దీర్ఘకాలిక రుణాలు అందించినట్లు తెలిపారు.అదేవిధంగా 202627 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 672 టన్నుల యూరియా, 217 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 53 బ్యాగుల పొటాష్ విక్రయించినట్లు తెలిపారు.అనంతరం పీఏసీఎస్ చైర్మన్ అనంత రెడ్డి మాట్లాడుతూ.. సంఘం ఆధ్వర్యంలో 18 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, 202526 యాసంగి సీజన్‌లో 4,408 మంది రైతుల నుంచి 1,85,867.60 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.రైతులకు అందించిన రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించిన చైర్మన్.. సంఘం తరఫున అందించిన రుణాలను సక్రమంగా వసూలు చేయడంతో పాటు, ప్రతి ఉద్యోగి తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు.రైతుల ప్రయోజనాలను కాపాడుతూ పీఏసీఎస్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.సమావేశంలో వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు కర్ణం మురళి, సంఘ సభ్యులు నాలాచెరువు కృష్ణ గౌడ్, కోమిరిశెట్టి రమేష్ చందర్, హనుమంతరావు, ఉదండపురం నరసింహులు, పోతిరెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# గణేష్ ఉత్సవాల్లో విషాదం..దాడిలో వ్యక్తి మృతి

## శాంతియుతంగా ఉండాలని ఇరు వర్గాలకు డీఎస్పీ నరేందర్ గౌడ్ సూచనలు..

### - తూప్రాన్ సిఐ వెంకట్ రాజా గౌడ్, ఎస్సై కరుణాకర్ రెడ్డి





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 30:**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఎం జలాలపూర్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. గణేశ్ ఉత్సవాల సందర్భంగా సెల్‌ఫోన్ దొంగతనం చేశాడనే అనుమానంతో ఓ వ్యక్తిపై కొందరు దాడి చేయగా, తీవ్ర గాయాలపాలైన అతడు మృతి చెందినట్లు సమాచారం.మంగళవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో గ్రామానికి చెందిన బ్యాగరి రామనుజం (42) పై గుండ్ల ప్రవీణ్‌తో పాటు మరో ఎనిమిది మంది దాడి చేసినట్లు ప్రాథమికంగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం.దాడిలో తీవ్రంగా గాయపడిన రామనుజాన్ని ఆసుపత్రికి తరలించేలోపే రాత్రి సుమారు 11 గంటల సమయంలో మృతి చెందినట్లు సమాచారం.ఘటనపై సమాచారం అందుకున్న వెల్దుర్తి పోలీసులు వెంటనే గ్రామానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై తూప్రాన్ సీఐ వెంకటరాజా గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎం.జలాలపూర్‌కు చెందిన పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై సమాచారం అందుకున్న తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్న డీఎస్పీ, ఇరు వర్గాలతో మాట్లాడి పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారకుండా సర్ది చెప్పారు. ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని సూచించారు. సెల్‌ఫోన్ దొంగతనం అనుమానం ఎంతవరకు నిజం? అసలు దాడికి దారితీసిన కారణాలేంటి? అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

---



# రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఖేడ్ గురుకుల విద్యార్థులు

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి:**

సిద్దిపేట జిల్లా చేర్యాలలో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ హ్యాండ్‌బాల్ పోటీల్లో నారాయణఖేడ్ పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.అండర్17 విభాగంలో గణేష్, వంశీ, అండర్14 విభాగంలో అర్షద్, కుమార్ అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు సిద్దిపేట జిల్లా ఎస్‌జీఎఫ్ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, మండల విద్యాధికారి తెలిపారు. త్వరలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.జిల్లా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఖేడ్ మైనారిటీ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాములు, వ్యాయామ ఉపాధ్యాయులు అజీజ్, సంతోష్‌తో పాటు పాఠశాల సిబ్బంది అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పీడీలు, పీఈటీలు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, హ్యాండ్‌బాల్ క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# అమిత్ షా పర్యటనకు పకడ్బందీ బందోబస్తు

## బ్రహ్మణపల్లి అమూల్ పాల కంపెనీ భూమిపూజకు కేంద్ర హోంమంత్రి రాక..

## భద్రతపై జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ప్రత్యేక పర్యవేక్షణ

**తూప్రాన్,(ప్రజాజ్యోతి): సెప్టెంబర్ 30**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటనకు తూప్రాన్ పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రతా చర్యలు చేపడుతోంది. అక్టోబర్ 4న బ్రహ్మణపల్లిలోని అమూల్ పాల కంపెనీ భూమిపూజ కార్యక్రమానికి అమిత్ షా హాజరుకానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు బుధవారం







కార్యక్రమ ప్రాంగణాన్ని పరిశీలించారు.వేదికతో పాటు వీవీఐపీ రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రదేశాలు, సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీసు అధికారులతో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రజలువీవీఐపీల ప్రవేశం, నిష్క్రమణపై సమీక్ష నిర్వహించారు.పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు.వీవీఐపీ పర్యటనలో విధులు నిర్వర్తించే ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ స్పష్టం చేశారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి భద్రతా లోపాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా తూప్రాన్ డీఎస్పీ జె. నరేందర్ గౌడ్, సీఐలు సందీప్ రెడ్డి, వెంకట్ రాజా గౌడ్, రంగకృష్ణ, ఆర్ఐ శైలేందర్, ఎస్ఐలు గంగారాజు, సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ల పంపిణీపై బురదజల్లడం సరికాదు

## -రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ఆరోపణలు చేయడం

## మానుకోండి-మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి:**

మైనారిటీ మహిళలకు పంపిణీ చేసిన కుట్టు మిషన్లపై రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ నాయకులు బురదజల్లడం సరికాదని నారాయణఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ అన్నారు. బుధవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు..మైనారిటీ మహిళలకు మంజూరైన 200 కుట్టు మిషన్లను ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ సమక్షంలో పారదర్శకంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని మైనారిటీ మహిళలకు మరింత ప్రయోజనం చేకూర్చేలా మరో 500 కుట్టు మిషన్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మంత్రి అజారుద్దీన్‌ను కలిసి కోరినట్లు చెప్పారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూడటం సరికాదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 300 మంది మైనారిటీ మహిళలకు మంజూరైన కుట్టు మిషన్లను ఎవరికి పంపిణీ చేశారో వెల్లడించాలని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకుని, వాస్తవాలను ప్రజలకు వివరించాలని కోరారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు వివేకానంద, సుబుర్, మహేష్ చౌహన్, గోపాల్, మహితాబ్ తదితరులు పాల్గొన్నారు.



# భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

## - రూ.10 వేల జరిమానా..

## దర్యాప్తు బృందాన్ని అభినందించిన ఎస్పీ

**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 30:**

అదనపు కట్నం కోసం భార్యను వేధించి,రాయితో తలపై కొట్టి హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు, రూ.10 వేల జరిమానా విధిస్తూ మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ తీర్పు ఇచ్చారు. కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ అభినందించారు.శివ్వంపేట మండలం కొత్తపేటకు చెందిన బుచ్చ అశోక్‌కు అల్లీపూర్‌కు చెందిన మినాతో మూడేళ్ల క్రితం వివాహమైంది. వివాహ సమయంలో కిలో వెండి, 8 తులాల బంగారం, మోటార్‌సైకిల్‌తో పాటు రూ.50 వేల నగదును కట్నంగా ఇచ్చారు. వివాహమైన ఐదు నెలలకే అదనపు కట్నం కోసం అశోక్ భార్యను మానసికంగా,శారీరకంగా వేధించడం ప్రారంభించాడు. పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయతీలు నిర్వహించినా వేధింపులు ఆగలేదు.రూ.లక్ష అదనపు కట్నం కావాలని డిమాండ్ చేస్తూ 2023 జనవరి 22న మినాను ఇంటి నుంచి వెళ్లగొట్టాడు.2023 మార్చి 2న మినా తన తల్లిదండ్రులు,గ్రామ పెద్దలతో కలిసి భర్త ఇంటికి వెళ్లింది.ఈ సందర్భంగా పంచాయతీ పెట్టి తన పరువు తీస్తున్నారని ఆగ్రహించిన అశోక్ రాయితో ఆమె తలపై బలంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడిన మినాను నర్సాపూర్‌లోని పద్మజ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం కూకట్‌పల్లిలోని పద్మజ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మార్చి 5న మృతి చెందింది.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పటి శివంపేట ఎస్సై రవికాంత్ కేసు నమోదు చేశారు. అప్పటి దర్యాప్తు అధికారి, తూప్రాన్ సీఐ శ్రీధర్ సమగ్ర దర్యాప్తు చేపట్టి కీలక సాక్ష్యాధారాలను సేకరించారు. అనంతరం ప్రస్తుత తూప్రాన్ సీఐ వెంకట రాజా గౌడ్, శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. ప్రభుత్వ న్యాయవాది వెంకటేష్ బలమైన వాదనలు వినిపించారు.సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడు బుచ్చ అశోక్‌కు జీవిత ఖైదుతో పాటు రూ.10 వేల జరిమానా విధించింది.కేసులో లైజనింగ్ అధికారులు ఎస్సై విఠల్,కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ ఆనంద్ సహకరించారని ఎస్పీ తెలిపారు.నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన తూప్రాన్ సీఐ వెంకట రాజా గౌడ్,శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి,పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



# రాయికోడ్ మండలంలో బెల్టు షాపుల దందా.. మూడు పువ్వులు ఆరు కాయలు!

- ఉదయం నుంచే మద్యం తరలింపు.. గ్రామాల్లో 24 గంటలూ లభ్యతపై ఆరోపణలు
- కిరాణా దుకాణాల ముసుగులో మద్యం విక్రయాలు జరుగుతున్నాయంటున్న బీఎస్పీ నేత పిప్పాడపల్లి మోహన్
- ఎక్సైజ్ అధికారుల కనుసైగలతోనే దందా సాగుతోందని ఆరోపణ
- జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్

**రాయికోడ్ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

రాయికోడ్ మండలంలోని పలు గ్రామాల్లో బెల్టు షాపుల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోందని బీఎస్పీ జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి పిప్పాడపల్లి మోహన్ ఆరోపించారు. ఉదయం 6 గంటల నుంచే వైన్ షాపులు తెరిచి,వాహనాల ద్వారా గ్రామాలకు మద్యం తరలించి,కొన్ని కిరాణా దుకాణాలు, హోటళ్లకు సైతం సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు.

### ఉదయం నుంచే మద్యం తరలింపు?

మండల కేంద్రంలోని మద్యం దుకాణాల నుంచి నిర్వాహకులు ఉదయాన్నే మద్యం సీసాలను వాహనాల్లో తరలిస్తూ గ్రామాల్లోని బెల్టు షాపులకు చేరవేస్తున్నారని మోహన్ ఆరోపించారు. గ్రామాల్లో అనుమతులు లేని ప్రాంతాల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. తెలంగాణ ఎక్సైజ్ శాఖ అధికారిక వివరాల ప్రకారం రిటైల్ మద్యం దుకాణాలకు నిర్ణీత వ్యాపార సమయాలు ఉన్నాయి. వ్యాపార సమయాల ఉల్లంఘనకు శాఖ నిబంధనల ప్రకారం జరిమానాలు కూడా ఉన్నాయి.

### గ్రామాల్లో 24 గంటలూ మద్యం?

బెల్టు షాపుల కారణంగా గ్రామాల్లో ఎప్పుడు కావాలంటే అప్పుడు మద్యం లభించే పరిస్థితి ఏర్పడిందని మోహన్ పేర్కొన్నారు. రాత్రి వేళల్లోనూ మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై ఎక్సైజ్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని కోరారు. అనుమతి లేని ప్రదేశాల్లో మద్యం నిల్వలు ఉంచడం,నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు నిర్వహించడం వంటి అంశాలపై ఎక్సైజ్ శాఖలో ప్రత్యేక నిబంధనలు,శిక్షా చర్యలు ఉన్నాయని అధికారిక శాఖ సమాచారం వెల్లడిస్తోంది.

### యువతపై ప్రభావం

గ్రామాల్లో మద్యం సులభంగా అందుబాటులో ఉండటంతో యువత చెడు వ్యసనాలకు గురయ్యే ప్రమాదం పెరుగుతోందని పిప్పాడపల్లి మోహన్ ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం కారణంగా కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు,గొడవలు,సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు.

### ఎక్సైజ్ అధికారుల తీరుపై ఆరోపణలు

బెల్టు షాపుల వ్యవహారం ఎక్సైజ్ శాఖ అధికారుల కనుసైగలతోనే కొనసాగుతోందని మోహన్ ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై అధికారిక ధృవీకరణ జరగాల్సి ఉందని,ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మద్యం సంబంధిత చట్టాలు,నిబంధనలను అమలు చేయడంతో పాటు అక్రమ మద్యం,మద్యం దుష్ప్రభావాలపై, వైన్స్ నిర్వాహకులు వాహనాల ద్వారా మద్యం సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉంది.

### జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలి

రాయికోడ్ మండలంలోని గ్రామాల్లో బెల్టు షాపులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించేల,వైన్ షాపుల నుంచి గ్రామాలకు మద్యం ఎలా తరలిపోతోందనే అంశంపై మరియు స్థానిక ఎక్సైజ్ అధికారులపై విచారణ చేపట్టాలని మోహన్ కోరారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న కేంద్రాలను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు




తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్,ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు రాయికోడ్ మండలంలోని మద్యం విక్రయాలు, వైన్స్ నిర్వాహకులపై ప్రత్యేక దృష్టి సారించి,అక్రమ బెల్టు షాపులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీఎస్పీ జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి పిప్పాడ్ పల్లి మోహన్ కోరారు.

# నర్సాపూర్ బి.వి.రాజు కాలేజీలో కమ్యూనికేషన్ సొసైటీ ప్రారంభోత్సవం

**నర్సాపూర్ 30 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)**

నర్సాపూర్ లో పేరు ప్రాక్యతలుగాంచిన (దీఎ=ఌ)లో విద్యార్థులకు కమ్యూనికేషన్ టెక్నాలజీ రంగంలో సరికొత్త అవకాశాలను అందించే దిశగా మరో ముందడుగు పడింది. కళాశాలలో ఐయియా కమ్యూనికేషన్స్ సొసైటీ (కంసోసి) స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ను బుధవారం నాడు ఘనంగా ప్రారంభించారు. దీఎ=ఌలోని ఎలన్ సెమినార్ హాల్‌లో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు,అధ్యాపకులు, ఐయియా ప్రతినిధులు పాల్గొన్నారు. కమ్యూనికేషన్ టెక్నాలజీలు,ఎంబెడెడ్ సిస్టమ్స్, ఇంటెలిజెంట్ హార్డ్‌వేర్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలను అనుసంధానిస్తూ విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడమే ఈ చాప్టర్ ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ చాప్టర్ ద్వారా విద్యార్థులకు సాంకేతిక అభ్యాసం,పరిశోధన,ఆవిష్కరణలు, వృత్తిపరమైన నెట్‌వర్కింగ్‌తో పాటు పరిశ్రమల నిపుణులతో పరస్పరకు అవకాశాలు లభించనున్నాయి. భవిష్యత్ కమ్యూనికేషన్ టెక్నాలజీ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఈ వేదిక ఉపయోగపడనుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐయియి హైదరాబాద్ సెక్షన్ కార్యదర్శి,సిలికాన్ ల్యాబ్స్ ఇంజనీరింగ్ సీనియర్ డైరెక్టర్ శ్రీ ఎన్. వెంకటేష్, ఐయియా హైదరాబాద్ సెక్షన్ స్టూడెంట్ యాక్టివిటీ కమిటీ చైర్ డా. వై. పద్మ సాయి,ఐయియా హైదరాబాద్ సెక్షన్ కమ్యూనికేషన్స్ సొసైటీ చాప్టర్ కార్యదర్శి డా. విశ్వనాథం రావురి హాజరయ్యారు. దీఎ=ఌ డైరెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డా. సంజయ్ దుబే, మేనేజర్ శ్రీ బాపి రాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ సురేష్ కార్యక్రమానికి మద్దతు అందించారు. అలాగే ఈసిఈ విభాగం ప్రొఫెసర్, ౹ూణ డా. సంజీవ రెడ్డి, ప్రొఫెసర్ డా.ఎం.సి. చిన్నయ్య, ఐయియా కంసోసి స్టూడల



# మల్కాపూర్ ప్రధాన రహదారి పక్కన చెత్తకుప్పలు!

## - పారిశుద్ధ్యం పేరుతో బిల్లులా?

## - గ్రామపంచాయతీ పరిధిలో అపరిశుభ్రతపై ప్రయాణికులు, గ్రామస్తుల ఆవేదన.





**కొండాపూర్, (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని మల్కాపూర్ మేజర్ గ్రామపంచాయతీ ప్రధాన రహదారి పక్కన చెత్తకుప్పలు, వ్యర్థ పదార్థాలు పేరుకుపోయి దర్శనమిస్తున్నాయి. దీంతో అటుగా ప్రయాణించే ప్రయాణికులు, స్థానిక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి పక్కనే చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతూ పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన రహదారి కావడంతో నిత్యం పెద్ద సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అలాంటి ప్రాంతంలోనే చెత్తకుప్పలు పేరుకుపోయి ఉండటంతో దుర్వాసనతో పాటు పారిశుద్ధ్య సమస్య తలెత్తే పరిస్థితి నెలకొంది. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన గ్రామపంచాయతీ అధికారులు ఈ విషయంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి పంచాయతీలో బిల్లులు చెల్లిస్తున్నప్పటికీ.. ప్రధాన రహదారి పక్కనే చెత్తకుప్పలు పేరుకుపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పారిశుద్ధ్య పనులు క్షేత్రస్థాయిలో సక్రమంగా జరుగుతున్నాయా? లేదా కేవలం బిల్లులకే పరిమితమవుతున్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రధాన రహదారి పక్కన పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, నిత్యం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే చెత్త మళ్లీ పేరుకుపోకుండా పంచాయతీ అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అర్హులైన నిరుపేదల కల్యాణ లక్ష్మి దరఖాస్తులను ఎందుకు నిలిపివేస్తున్నారు?

## - నాగల్‌గిద్ద తహసీల్దార్‌ను ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి:**

అర్హత ఉన్న నిరుపేదలకు అందాల్సిన కల్యాణ లక్ష్మి దరఖాస్తులను నెలల తరబడి పెండింగ్‌లో ఉంచి ఎందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి నాగల్‌గిద్ద తహసీల్దార్‌ను ప్రశ్నించారు. బుధవారం నాగల్‌గిద్ద తహసీల్దార్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి పథకం దరఖాస్తుల విషయంలో అనవసర జాప్యం చేయడం సరికాదన్నారు. నాగల్‌గిద్ద గ్రామానికి చెందిన నౌషీన్ బేగం కల్యాణ లక్ష్మి దరఖాస్తు మార్చి నెల నుంచి దాదాపు ఆరు నెలలుగా తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉందన్నారు.అన్ని విధాలా అర్హత ఉన్నప్పుడు దరఖాస్తును ఎందుకు పరిష్కరించడం లేదని, ఆరు నెలలుగా ఫైల్‌ను ఎందుకు పెండింగ్‌లో ఉంచారని ప్రశ్నించారు. పేద కుటుంబాలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఎందుకు వచ్చిందని అధికారులను నిలదీశారు.అర్హులైన వారికి పథకం ప్రయోజనం అందకుండా దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం ద్వారా పథకం ఉద్దేశం దెబ్బతింటుందని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి దరఖాస్తులను పరిశీలించి, ఎలాంటి అనవసర జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.నాగల్‌గిద్ద మండలంలో కొన్ని వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తున్నారని, మరికొన్ని మాత్రం ప్రజాప్రతినిధుల సూచనలతో జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ విషయంలో తహసీల్దార్‌ను ఆయన పలు ప్రశ్నలు సంధించారు.అన్ని రిజిస్ట్రేషన్లకు ఒకే నిబంధనలు వర్తిస్తాయా? అయితే కొన్ని రిజిస్ట్రేషన్లు ఎందుకు నిలిపి వేస్తున్నారు? మరికొన్ని రిజిస్ట్రేషన్లు ఏ నిబంధనల ప్రకారం జరుగుతున్నాయి? రిజిస్ట్రేషన్ చేయడానికి, నిలిపివేయడానికి అధికారిక ప్రమాణాలు ఏమిటి? అంటూ ప్రశ్నించారు.ఎవరైనా ప్రజాప్రతినిధి సూచిస్తేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందా? అలా అయితే ఆదేశాలు ఎవరు ఇస్తున్నారు? ప్రభుత్వ నిబంధనల ప్రకారమే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయా? లేక ఇతరుల ఒత్తిళ్లతో నిర్ణయాలు మారుతున్నాయా? అని తహసీల్దార్‌ను ప్రశ్నించారు.అలాగే రిజిస్ట్రేషన్ల విషయంలో ముడుపులు అందిన వారి రిజిస్ట్రేషన్లు చేస్తూ, ముడుపులు అందని వారి రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, దీనిపై అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.పేదల సంక్షేమ పథకాల విషయంలో జాప్యం చేయడం, భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో పారదర్శకత పాటించకపోవడం సహించేది లేదని స్పష్టం చేశారు.ప్రభుత్వం, అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని,



అర్హులైన నిరుపేదలకు కల్యాణ లక్ష్మి ప్రయోజనం వెంటనే అందించాలని కోరారు. భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో అందరికీ ఒకే విధమైన నిబంధనలు వర్తింపజేసి పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.పేదలకు న్యాయం జరిగే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు. సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే బాధితులతో కలిసి భారీ ఎత్తున తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# అర్హులందరికీ ఎఫ్ఎస్‌సీ స్మార్ట్ కార్డులు

## - గడ్డపోతారం మున్సిపల్ కార్యాలయంలో పంపిణీ

**జిన్నారం(ప్రజాజ్యోతి)**

గడ్డపోతారం మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఎఫ్ఎస్‌సీ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డె సుష్మ గణేష్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు ఎఫ్ఎస్‌సీ స్మార్ట్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన మహిళలు, లబ్ధిదారులు  మున్సిపల్ కార్యాలయానికి తరలివచ్చారు,కార్యక్రమంలో కౌన్సిలర్ లు బాల్‌గారి మధులత శీను, కౌన్సిలర్ భాగ్యలక్ష్మి సాయి, కార్తీక్‌తో పాటు పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు.



## ముగ్గురు కొడుకులు ఉన్నా పట్టించుకోకపోవడంతో

# వృద్ధ దంపతుల ఆత్మహత్య

### - ఆస్తులు కోల్పోయి, పోషణ లేక తీవ్ర మనస్తాపంతో బలవన్మరణం

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 30, ప్రజాజ్యోతి:**

నారాయణఖేడ్ మండలం చాప్ట(కె) గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ముగ్గురు కుమారులు ఉన్నప్పటికీ తమను పట్టించుకోవడం లేదనే మనస్తాపంతో ఓ వృద్ధ దంపతులు తమ వ్యవసాయ భూమిలోని బావిలో పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్థులు తెలిపారు.







నారాయణఖేడ్ మండల పరిధిలోని చాప్ట(కె) గ్రామానికి చెందిన నర్సిరెడ్డి (90), అంజమ్మ (85) దంపతులు మృతి చెందారు. ముగ్గురు కుమారులు ఉన్నప్పటికీ తమను సరిగా పోషించడం లేదని, ఆస్తులను తమ నుంచి దూరం చేశారని గతంలో వృద్ధ దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. వృద్ధ దంపతులకు ఉన్న ఆస్తులు, వ్యవసాయ భూములను వారి కుటుంబ సభ్యులు మనుమల పేర్లకు మార్చుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం వృద్ధ దంపతులను పాత ఇంట్లో ఉంచి వారి బాగోగులు పట్టించుకోలేదని గ్రామస్థులు పేర్కొన్నారు.ముగ్గురు కుమారులు ఉన్నప్పటికీ వృద్ధ దంపతులు ఒంటరిగా జీవించాల్సిన పరిస్థితి ఏర్పడటంతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ క్రమంలోనే వారు తమ వ్యవసాయ భూమిలోని బావిలో పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు.ఈ ఘటనపై గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధ తల్లిదండ్రులను చివరి దశలో పిల్లలు ఆదుకోవాలని, ఇలాంటి పరిస్థితి మరెవరికీ రాకూడదని కోరారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఉద్యోగ విరమణ పొందిన తహసిల్దార్లను సత్కరించిన జిల్లా కలెక్టర్

### ప్రజాసేవలో అందించిన సేవలు, విధి నిర్వహణలో చూపిన నిబద్ధత ప్రశంసనీయం

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:-**



బుధవారం ఉద్యోగ విరమణ పొందిన నాల్కల్ తహసిల్దార్ బి. ప్రభులు, చౌటకూర్ తహసిల్దార్ కిష్టయ్య లకు సంగారెడ్డి కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, తహసీల్దార్లు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారికి




కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన కిష్టయ్య, బి. ప్రభులును శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమైన ప్రక్రియ అని అన్నారు. ఉద్యోగ కాలంలో విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, అంకితభావం, ప్రజాసేవలో అందించిన సేవలే వారి సేవా ప్రస్థానానికి నిజమైన గుర్తింపు అని పేర్కొన్నారు. బి. ప్రభులు, కిష్టయ్య  లు తమ బాధ్యతలను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించారని అభినందించారు.ఉద్యోగ జీవితంలో ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ విధులు నిర్వర్తించిన తాసిల్దార్లు పదవీ విరమణ అనంతరం తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ, తమకు నచ్చిన వ్యాపకాలతో మానసిక ప్రశాంతతతో కూడిన ఆరోగ్యకరమైన జీవితాన్ని సాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం అదనపు కలెక్టర్లు, తహసీల్దార్లు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది బి. ప్రభులు, కిష్టయ్య లను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి వారి భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు టి.ఎల్. సంగీత, ఆర్. పాండు, తహసీల్దార్లు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చాకలి నాగయ్యను పరామర్శించిన మాజీ జడ్పీటీసీ

**కల్హేర్, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి:**

సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామానికి చెందిన వార్డు మెంబర్ భర్త చాకలి నాగయ్య ఇటీవల ఎడమ చేతి వేళ్లకు ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగయ్యను మాజీ జడ్పీటీసీ జి. నరసింహారెడ్డి బుధవారం పరామర్శించారు.ఈ సందర్భంగా నాగయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాగయ్యకు ధైర్యం చెప్పి, కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్‌స్టేషన్లపై ఎస్పీ ఆకస్మిక తనిఖీ! రికార్డుల పరిశీలన.

### నేరాల ఛేదనకు టెక్నాలజీనే ఆయుధం!

### కేసుల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి: ఎస్పీ పంకజ్ పరితోష్.

**కల్హేర్, సెప్టెంబర్ 30, ప్రజా జ్యోతి:**

వార్షిక తనిఖీల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ బుధవారం సిర్గాపూర్, కంగ్టి పోలీస్‌స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ల పరిసరాలు, రికార్డులు, కేసుల దర్యాప్తు వివరాలను పరిశీలించారు.పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలతో సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. బాధితుల సమస్యలను సానుకూలంగా విని, చట్టపరంగా తగిన విధంగా స్పందించాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి నేరాలను ఛేదించాలని తెలిపారు.ఈ తనిఖీలో సీఐ వెంకటరెడ్డి, ఎస్ఐతో పాటు పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



